# ఆదర్శాలు ఆచరణలు

## అరవింద



అనంత తన్ను 'పెళ్ళి చూపుల'కి తయారవటానికి అలంకరించుకుంటోంది.

పసుపురంగు బోర్డర్‌తో సముద్ర నీలపు నైలాన్ చీర.

పసుపురంగు స్లీవ్‌లెస్ జాకెట్టూ.

కాళ్ళకు పసుపురంగు స్లిప్పర్సూ.

నీలిరంగు గాజులు చేతులకి.

బోర్డర్ పసుపు రంగుకు మాచ్ అయ్యేలా బంగారు దుద్దులు చెవులకి.

చీర రంగులో కలిసిపోతున్న పెద్దరాయి ఉంగరం వేలికి.

మెడలో సన్నని గొలుసుకు వేలాడే పెండెంట్.

నుదుట మామిడి చిగురు రంగు కుంకుమ. ముడిమీదగా అమర్చిన వేణిమీద ఒత్తుగా గుచ్చిన సన్నజాజుల మాల.

ఎంతో మక్కువతో అలంకరించుకుని గది తలుపుతీసి కొంచెం సిగ్గుగా కొంత బిడియంగా. బయటకు అడుగు వేసింది.

"అబ్బ, ఇంతసేపా! నేను రెడీ అయి పోయి గంటనుంచీ వెయిట్ చేస్తున్నాను" అన్నాడు ఆనందరావ్. అనంతని చూస్తూ.

"ఆనందంగా ఉంది నవ్వుతుంటే మాత్రం అనంత వికసించి గాలిలో ఊగే పూవులా ఉంటుంది" అనుకున్నాడు.

"అదేమిటి! ఇంక పదండి" అంది అనంత, బాగున్నానా అన్నట్టు చూస్తూ.

హాలులో అత్తగారు కుర్చీలో కూర్చునుంది.

"వచ్చేటప్పటికి ఆలస్యమవుతుందేమో మీరు భోజనం చేయండి" అంది అనంత అత్తగారితో.

సుభద్రమ్మగారు ఆ మాటలు విందో లేదో గాని అనంతని నఖశిఖపర్యంతం వీక్షించింది ఆ రెండు క్షణాలలో. "పెళ్ళి ఇంటికి వెళుతూ కూడా ఈ వేషమేనా! లక్షణంగా ఆ నెక్లెస్ వేసుకుని పట్టుచీర కట్టుకుంటే ఎంత శోభగా ఉంటుంది. ఆరుజతల బంగారు గాజులు వేసుకుంటే చెయ్యి ఎంత నిండుగా ఉంటుంది చెవులకి రవ్వల దుద్దులు పెట్టుకో" అంది. ఆఖరికి ఆజ్ఞ రానే వచ్చింది. ఎంత బాగుంటుంది! అని వదిలేసే అనంత అట్లాగే వెళ్ళి ఉండేది. కాని రవ్వల దుద్దులు పెట్టుకో అని అత్తగారనటంతో గదివైపు వెనక్కి తిరిగింది. ఆ క్షణంలో ఆనందరావ్ ముఖంలో ఒక చిరాకు, నిరాశ ప్రస్ఫుటమయింది. కాని వెంటనే "ఇక మళ్ళీ మార్చటానికి టైము లేదమ్మా" అని అనంత వెనకగదిలోకి వెళ్ళాడు. అనంత దుద్దులు మార్చటం లేదు. కిటికీదగ్గర నిలబడి బయటకు చూస్తోంది.

"ఇప్పటికే ఆలస్యమయింది రా అనంతా" అన్నాడు.

"ఇట్లాగ వెళ్ళటం ఎలా" అంది ఇటు తిరిగి అతని ముఖంలోకి చూస్తూ.

"నీకు తెలీదా అమ్మ అట్లాగంటుందని. తెలిసి [illegible]" అన్నాడు.




మీ ఆరోగ్యమును, జీర్ణశక్తిని, బలమును పెంచు రుచికరమైన పానీయము.
తయారు చేయువారు :
ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ.
—NVKR

# ★ ఆదర్శాలు ఆచరణలు ★

"ఎప్పుడూ ఇంతే" అంది అనంత మళ్ళీ కిటికీవైపు తిరిగి. ఎప్పుడూ ఇంతే ఏమిటో అతనికి బాగా తెలుసు. అనంత దగ్గిరికి వెళ్ళి "నాకు మాత్రం నువ్వు ఎంతో చాలా బాగున్నావు. అమ్మతో చెప్పిన అన్ని మార్పటానికి వేళచాలదని, రా" అని చెయ్యిపట్టుకు లాక్కొచ్చాడు.

అలంకారంగా నడుస్తున్నట్టు అడుగులు వేస్తున్న కోడల్ని చూసి నిట్టూర్చింది సుభద్రమ్మ. కొంచెంసేపటికి చిరునవ్వు కూడా విరిసిందావిడ పెదవులమీద...

టీపార్టీ అయింది. ఇంటికి వచ్చి భోజనం చేశారు అనంత, ఆనందరావూను. అంత వరకూ ముఖ్యంగా చెప్పుకోవలసిన సంభాషణ ఏమీ వాళ్ళిద్దరిమధ్యా జరగలేదు.

భోజనంచేసి గదిలోకి వచ్చాక అనంత వక్కపొడి అందించి మంచానికి ఒక చివర కూర్చుంది. ఆనందరావ్ వక్కపొడి భరిణ టేబిల్ మీద ఉంచి, చేతులు భుజంమీద వేసుకుని మంచంమీద రెండవ చివర కూర్చున్నాడు. ఇప్పుడు అనంతని కదిలించాలి. కరిగించాలి. లేకపోతే అనంత మాట్లాడదు. మనసులోనే మధనపడుతుంది. అది తనకి ఏమీ లాభంలేదు. కనక అనంత మనసులో మాటల్ని పైకి పలికించాలి తను.

"నిజా అమ్మ చెప్పేది కూడా నువ్వు అర్థం చేసుకోవాలి" అన్నాడు ఆనందరావ్.

తనకి విషయం ఏమీ మాట్లాడటం ఇష్టం లేనట్లు కొంతసేపు ఊరుకుంది. తర్వాత అంది.

"ఏమి అర్థంచేసుకోవాలి!" అని.

"పెద్దవాళ్ళకి కుటుంబ సంప్రదాయమని, గౌరవమని, మర్యాద అని చాలా సెంటిమెంట్స్ ఉంటాయి. వాటిని అర్థంచేసుకోవాలి. కోడలు నగలన్నీ పెట్టుకుని లక్ష్మిలా ఉండాలి. నిన్ను చూసి అందరూ గొప్పవాళ్ళకోడలు అనుకోవాలని అమ్మ కోరిక. అయినా, పెళ్ళికి కదా వెళ్ళింది. సినిమాకి వెళ్ళినట్లుకాక, పట్టుచీర కట్టుకుని నగలు పెట్టుకుంటేనే బాగుంటుందని నాకూ అనిపించింది."

అనంతకి మళ్ళీ కోపం వచ్చింది. అప్పుడు బాగున్నావని ఎందుకు చెప్పారో మరి!

"అప్పుడే చెప్పకపోయారా, ఉన్న నగ లన్నీ దిగవేసుకుని వచ్చేదాన్ని, అమ్మగారి లాగ తయారయి" అంది. ఆనందరావ్ కి నవ్వు వచ్చింది.

"ఐనా, అమ్మ మాట వినటం, విన యంగా ఉండటం, ఆవిడ ఉద్దేశాలని అర్థం చేసుకుని గౌరవించటం కూడా నువ్వు నేర్చు కోవాలి. నీకంటే ఆవిడకి అభిమానం వుంటుం దని నీకు తెలీదూ" అన్నాడు.

"మీరు ఫిజిక్స్, పాలిటిక్స్ గురించి మాట్లాడుతుంటే వినటానికి చాలా అందంగా ఉంటుంది కాని, వినయ విధేయతలు, సేవలు నాకేం బోధించ నవసరంలేదు. మీరనుకునేటంత అవిధేయురాలినేమీ కాదు నేను" అంది అనంత చిరాకుగా లేచి నిలబడి.

"నీవు అవిధేయురాలిగా వున్నావని నేను అనను. అమ్మని అర్థం చేసుకోకపోవటంవలన అనవసరంగా నువ్వు బాధపడుతున్నావా లేదా! ఈ బాధంతా అనవసరం కాదూ! ఎవరి పిల్లలను గురించి వాళ్ళకి ఏవో అభిప్రాయాలు, ఆశయాలు ఉంటాయి. పిల్లలు చెప్పిన మాట వినకపోతే ఎంత బాధగా ఉంటుంది. అమ్మని కనక నువ్వు అర్థం చేసుకోగలిగితే, ఈ చిన్న విషయాలు పాటించటానికి నీకు ఇంతబాధ కలగదు" అన్నాడు ఆనందరావ్.

"అట్లాగని నాకూ అభిరుచులు వుండవా! పద్ధతులు ఎల్లకాలం ఒకలాగ వుంటాయా! అప్పటికాలపు పద్ధతిలా నన్నూ వుండమంటే ఇప్పటి ఫాషన్ మారిపోలేదా! అయినా ఇటువంటి విషయాలో పెద్దవాళ్ళు కల్పించుకోకుండానే ఉండాలి. ఇంత చిన్న విషయాలో కూడా స్వతంత్రం లేదా అని పించి ఎంత బాధగా ఉంటుందో మీకేం తెలుస్తుంది."

"నేనూ ఒప్పుకుంటాను కాని, పెద్దవాళ్ళు అట్లాగ ఊరుకోలేరు. పోను, కోడలూ తోటి వనుకుంటే అమ్మ నిన్ను సైతం గొల్లదానిలాగ ఉన్నావందికదూ" అన్నాడు ఓదారుస్తున్నట్లు.

"మీకంతా వేళాకోళం. నన్ను అర్థం చేసుకున్నట్లు మాట్లాడతారు కాని, మిమ్మల్ని అట్లాగ అనేవాళ్ళు లేరు, కనుక వేళాకోళం గానే ఉంటుంది." అంది నగం అలకగా అతనిమాటలకు నవ్వు వస్తుంటే.

ఆరోజు ఉదయంనుంచీ చిరాకు పడు తూనే ఉంది అనంత. వర్షం కురిసేముందర ఉక్కపోతలాంటిది అనంత చిరాకు అని ఆనందరావ్ కి తెలుసు.

అతను ఉత్తరం రాస్తూ కూడా అనంత కదలికల్ని గమనిస్తూనే ఉన్నాడు. అనంత పాడుతున్న రికార్డులుఅయ్యాక అతనికది వద్దు తోంచి. రగమునేతకుట్టి దుప్పటి దులిపివేస్తూ అటిడిని ముగ్గ ముగ్గ చూస్తోంది. ఆఖరికి ఆ వర్షలం పూర్తిచేసివచ్చి అతను వ్రాసు కుంటున్న బల్లకాని నిలబడింది.

"ఏం" అన్నాడు ఆనందరావ్ పెన్ను గడ్డానికానించి తలఎత్తి చూస్తూ.

"నాకీ విషయంలోనే పట్టుదల వస్తుంది. ఎన్నిసార్లుచెప్పినా వినిపించుకోరు" అంది.

అతను కొంచెం నవ్వుతూ, "ఏ విషయమో చెప్పకుండానే – సా ధ్య

నీకు ఏం జవాబివ్వగలను అనంతా? నాకేం మర్యాదగా ఉంటుంది?" అన్నాడు.

"ఏమా ఏంలాభం! ఇదివరకు ఎన్ని సార్లు చెప్పలేదు? ఎప్పుడూ ఇంతే నేను చెప్పటం మీరు విని ఊరుకోవటం. నేను బాధపడటం. నాకు పాతికరూపాయలు కావాలి" అంది.

"మొన్న నెకదూ వలక్షి ఇచ్చాను. మళ్లీ దేనికి ఇప్పుడు?" అన్నాడతను కొంచెం సీరియస్ గా.

"అది నేను చెప్పేది. వలక్షి ఇస్తే నేను అవసరమైనచీరలు కొనుక్కున్నాను. అవును ఆడవాళ్ళకి అవసరాలు ఉంటాయి. పెద్దెం చెప్పని పోలేని అనేకరకాల ఖర్చులు ఉంటాయి? ప్రతిదానికీ అడగాలి. ఎన్ని సార్లు చెప్పాను. నెల నెలా నాకొక యాభై ఇవ్వాలని. అస్తమానం అడగటం నాకు బాగుండదు."

"నెలకి యాభై అని కేటాయించటం నాకు బాగుండదు. ఇదంతా నీదికాదూ. నెల నీకు సరిపోవచ్చు. ఇంకొకసారి అంతకంటె ఎక్కువ అవసరమైతే ఎప్పు అడగకుండా ఉంటావా? అదెట్లా కుదురుతుంది?"

"అవసరమైతే అడగలేను చేసాను. కాని ప్రతిదానికి అడుక్కోకుండా స్వంత ఖర్చులకు ఇంత డబ్బు లేకపోవటం చాలా కష్టం. పోనీలెండి. ఎప్పటికైనా ఇవ్వం లేకపోతే ఉద్యోగం చేసుకుంటాను' అంది అనంత ముఖం కొంచెం కఠినంగా పెట్టుకోలేక.

"ఐతే, ఆ అభిప్రాయంకూడా ఉందన్న మాట."

"ఉంటుంది. మొగవాళ్ళు ఆడవాళ్ళ అవసరాలు గుర్తించకపోతే ఆశయాలు నెరవేర్చుకుని, అభిప్రాయాల ప్రకారం నడవాలంటే ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి. చూడండి. ఏదో వ్యక్తిత్వమంటూ ఏర్పడాక ఎలాగ పడితే అలాగ సర్దుకుపోలేము. అది మీకు లోకంలాగ కనిపిస్తుందేమో కాని" అంది అనంత.

"నేను నిన్ను తక్కువ దృష్టితో ఎప్పుడూ చూడలేదు అనంత! నీకు కావలసింది నిస్సంకోచంగా అడిగి తీసుకోమన్నాను. నీదని, నాదని భేదభావం నాకు లేదంటే. ఇదిగో నీ అడిగిన పాతిక. నీకు మైతే దాని అవసరమేమిటో నేను తెలుసుకోవచ్చా!" అన్నాడు.

అనంత నవ్వుతుండగానే ఆ రూపాయలు అందుకుని 'నా స్నేహితురాలు వరకు పెళ్ళి అని మీకు చెప్పానుకదూ. తనకి కానుక కొనాలి" అని మెల్లిగా అక్కడనుంచి వెళ్ళిపోయింది.

తిరువాత రాత్రి భోజనం చేసి వచ్చాక అనంత అతని చేతిలో చక్కటి పాడి ఉంచు



"అనుమల్లెలు శెక్కులల్లార్వయాడుతో
పుష్పాల్ గుబాళించి నవ్వుచోట"

ఫొటో: ఎ. వి. రామయ్య.

తుందే "వాటికారికి ఎక్కువ కాలం?" అని ప్రశ్నించాడు.

"మీకు తెలియదేమిటి?" అంది కను కొలకుల్లోంచి చూస్తూ అనంత.

"నాలుగ నెల క్రితం? ఇప్పటి కిప్పుడు ఉద్యోగంలో చేరి ఇంకొక మూడు నెలలు చేస్తావ్. ఉద్యోగం చేస్తానంటే నాకు ఇష్టంలేదంటేదు. జీతంతో సరి సంపాదించేందుకు నెలలు. తరువాత రెండు నెలలు సెలవ పెట్టి. ఇంతకూ ఏం ఉద్యోగం చెయ్యాలని? ఎక్కడినుంచైనా ఆర్డర్ వచ్చిందా?"

అతడు వేళాకోళం చేస్తున్నాడని అనంతకి తెలుసు. తన అభిప్రాయాలను విషయంగా తీసుకుని పరిహాసంగా మాట్లాడితే అనంతకు చాలా కోపం వస్తుంది. కాని అనంతకి చాలా సున్నితమైన స్వభావం. అతనితో అంత కోపం ప్రదర్శించటం మానుకుంటుంది.

"లేదు, లేదు. నేను ఉద్యోగం చెయ్యటం లేదు, అంత అదృష్టం నాకెక్కడిది" అంది.

"ఆఫీసులో ఉద్యోగాలకి ఆడవాళ్ళని ప్రత్యేకంగా కోరుతున్నారు. ఎందుకో తెలుసా! ఆడవాళ్ళని తీసుకుంటే, వాళ్ల ఆఫీసులో ఎవరి తోనో ప్రేమలో పడతారుట. ఆఫీసు వరకు అది కొంత ఆటంకం కలిగిస్తుంది. అతరువాత పెళ్ళి. ఇంటిలో ఇక ఏమీ పని లేక ఉండా కొంటర్న ఉత్తే. నాకొక్కటే తెలియక



**నారసింహ లేహ్యము**

బంగారుతో చేరినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ వగైరా పోగొట్టి అమిత శక్తివృద్ధి కల్గించును. 20 రో. పట్టీ రు. 8-8-0 పోస్టేజి రు. 1-1-0

పి.వి. అండ్ కంపెనీ ఆయుర్వేద వైద్యశాల, పెరిచేది (PO) నెల్లూరుజిల్లా



**గ్రైపెండ్**


బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును

అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7

56-76



**ఎక్కువ పరిశుభ్రత, ఎక్కువ ఉజ్వలత!**




**మార్గో టాయిలెట్ సబ్బు**

(వక్రతిరహితమైన వేపచెట్టు వల్ల మార్గోకున్న శ్రేష్ఠమైన గుణాలకొరకు!)

ఉత్పత్తిదారులు:
ది కలకత్తా కెమికల్ కం. లి.,
కలకత్తా 29.

దక్షిణ ఇండియా ఆఫీసు
5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

CMC 13 TEL


# ఆదర్శాలు ఆచరణలు

మళ్ళీ పెంపరతిగా ఇంకొకళ్ళని వెయ్యాలి ఆడవాళ్ళని పెట్టుకుంటే ఈ కష్టమంతా భరించాలి."

"ఆడవాళ్ళెంత పరిపోషణ పాత్రులయ్యారు" అంది అనంత.

"అది కాదు అనంత్. స్త్రీలు సహజంగా సుకుమారులు. వాళ్ళని కష్టపెట్టడం భావ్యం కాదు. కష్టపడి అర్జించటం పురుషుడి బాధ్యత. సంసారంలో సుఖం, శాంతి సృష్టించటం స్త్రీ బాధ్యత."

"నేను ఒప్పుకోను. విదేశాలలో స్త్రీలు పురుషులతో సమానంగా పని చెయ్యటం లేదూ."

"నువ్వు ఆలోచించేది అంతవరకే. అక్కడ జీవితం చాలా యాంత్రికంగా గడిచిపోతుంది. వ్యక్తిగతమైన అనుబంధాలు తగ్గిపోతాయి. ప్రపంచంలో ఇంత నాగరికత సాధించింది ఏమిటికి? తిండి సుఖం, నిద్ర సుఖమే కదూ. నాగరికత, సంస్కృతుల ముఖ్య ఆశయాలపైన శాంతికి, జ్ఞానానికి దూరమైపోతున్నాము."

"కాని మీరు ఆడవాళ్ళ వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని గుర్తించనప్పుడు, ఆర్థికంగా అస్వతంత్రుల్ని చేసినప్పుడు ఆడవాళ్ళు ఉద్యోగం చేస్తామనక తప్పదు."

"ఊఁ. ఈ చదువులు తెచ్చిన మార్పు ఇదంతా. నాకు మన సాంప్రదాయాన్ని విస్మరించటం ఇష్టం లేదు. అనంత్. సాధారణంగా కొంతవరకున్న మార్పుల్ని మనమంతా గుడ్డిగానే అనుసరిస్తాం. దానినే ఫాషన్ అంటాము. కాని నువ్వు ఎప్పుడైనా ఆలోచించావా. ఈనాటి చదువులు ఏ మార్గానికి దారితీస్తాయో. చదువుకుని సంస్కృతి పెంపొందాక వ్యక్తిత్వమని, ఆశయాలని విర్రవీగుతాయి. మాతృత్వం, గృహిణీత్వం అభిలషించే స్త్రీలో ఉండే త్యాగగుణం, ఔదార్యం, సహనానికి బదులుగా వ్యక్తిత్వం నిలబెట్టుకుని, తన అభిప్రాయాల ననుగుణంగా నడుచుకోవాలనే దృఢబుద్ధి కలిగినప్పుడు స్త్రీ భర్త అలనపాలనలో తృప్తిపడలేదు. ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి, వ్యక్తిగత స్వాతంత్ర్యం కావాలి. ఇప్పుడు చదువుకున్న ఆడవాళ్ళలో కలిగిన చైతన్యమే యిది. మనం వద్దనుకున్నా ఆపలేము. ఇకముందర ఆడవాళ్ళు కూడా ఉద్యోగం చేస్తారు. కాని పరిణామం ఏమిటంటే మన సంప్రదాయాలు క్షీణించి రష్యా అమెరికాలలాగ సాంఘిక వ్యవస్థ మారిపోతుంది. కుటుంబాల్లో వ్యక్తుల మధ్య అనుబంధం తగ్గిపోతుంది. అందరూ ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటూ కొత్త కొత్త అలవాట్లు పడతారు. ఈ నాగరికత మనకి కూడా వచ్చేస్తుంది. దీనిని అవలంబించక తప్పదు కూడా. ఈ మార్పును ఆపలేకపోయినా, సంప్రదాయాల్ని వదలకూడదనే నేను ప్రయత్నిస్తాను."

నిజమే అనంత ఎప్పుడూ ఈ విషయాన్ని గురించి తీవ్రంగా ఆలోచించలేదు. తన చదువు, సంస్కృతి ఆమెలో కొన్ని అభిప్రాయాల్ని కలిగించాయి. వాటిని నెరవేర్చుకోవాలనే భావమే కాని, ఇంత ఆలోచన అనంతకెప్పుడూ కలగలేదు.

"స్త్రీవిద్యతో హిందూదేశ వ్యవహారమే మారిపోతుందన్న మాట" అనుకుంది. భర్త చెబుతున్నప్పుడు చెప్పిన మాటలు విస్మయాన్ని కూడా కలిగించాయి. విశాల నయనాలతో అతని ముఖంలోకే చూస్తున్న అనంత బుగ్గ మీద వేలితో మీటి 'ఇంకెప్పుడూ ఉద్యోగం చేస్తాననకేం. నా సర్వస్వం నీదికదూ' అన్నాడు ఆనందరావ్. అనంతకి తనేదో తప్పు చేసినట్లనిపించింది ఆక్షణంలో. మరుక్షణంలో ఆమె నేదో మధురభావనావేశం ఆవరించింది. ఆమెలోవున్న అనంతప్రవృత్తి అభిలాషలు దాని క్రింద అణిగిపోయాయి.

అనుకున్నాడు మధ్యాహ్నం పోస్టుమాన్ వచ్చి ఒక శుభలేఖ అందించాడు. అది అనంత స్నేహితురాలు పరిమళ పెళ్ళి శుభలేఖ.

"కట్నమెంత?" అన్నాడు ఆనందరావ్.

అనంత నవ్వుతూ "మనలాగ ఏమిటి? వాళ్ళు కట్నం తీసుకోరుట. లాంఛనంగా ఇచ్చింది తీసుకుని, ఇంకా అమ్మాయికి నగలు పెడతారట" అంది.

"అయితే ఆ పద్ధతే బాగుంది కదూ" అని ఆనందరావ్ కూడా నవ్వాడు.

"ఏదీ శుభలేఖ ఇట్లా గియ్యి" అని సుభద్రమ్మగారు శుభలేఖ నందుకుంది. చదివాక, "ఫామస్ అని ఉంది. ప్రెసెంట్సా ఏమిటి?" అంది.

అత్తగారియెదుట పెళ్ళికి వెళ్ళే ప్రసక్తి ఎట్లా ప్రారంభించటమా అని ఆలోచనలో పడింది అనంత.

"అయితే, ప్రెజెంట్ కొన్నావా?" అని అడిగాడు.

"ఊఁ ఉంగరం తీసుకున్నాను" అంది అనంత.

"సరి, పంపించమంటావా?" అన్నాడు ఆనంద్.

"ఎందుకూ, నేను వెడదామనుకుంటున్నాను పెళ్ళికి. పొద్దున్న మెయిల్లో వెడితే ముహూర్తానికి ఉండి రాత్రికి వచ్చెయ్యొచ్చు."

"ముహూర్తం పెడుతుంది! రింగ్ చూప్పు పోతుంది కూడా!" అన్నాడు ఆనందరావ్.

"అదేమి పాపం" అని అనంత అంటుంటే,

"తప్పలోటగా పెళ్ళి ఆపెళ్ళికి వెళ్ళడమేమిటి. ఉంగరం పోస్ట్ చేస్తావ్. దానిని పోస్టులో పంపించు. ఉత్తరం వ్రాయి. చాలు." అంది సుభద్రమ్మగారు. అనంతి ఇంకొక క్షణమైనా అక్కడ నిలబడకుండా గదిలోకి వెళ్ళింది సుధ లేఖని బల్లమీద పడేసింది. తను పెళ్ళికి వెడదామనుకుంది. భర్త ఏమోషనల్ కాని. అతని అభిప్రాయం తెలియకుండానే అత్తగారు వద్దంది భర్త అయితే ఎట్లాగో ఒప్పించి ఉండేది. కాని అత్తగారు ఏమైనా వద్దంటే అతని చెయ్యలేదు అనంతి.

అనంతి పెళ్ళికి సరళ వచ్చింది. సరళ తండ్రికి రైల్వే ఉద్యోగం. అప్పుడు సరళ తలిదండ్రులతో కలిసి ఊళ్ళు చూడటానికి వెళ్ళింది అనంతి ఇల్లు అని తెలియగానే, ఆ ప్రయాణం సగంలో ఆపి వచ్చేసింది అనంతికి చాలా సంతోషం కలిగింది.

"నీ పెళ్ళికి తప్పకుండా వస్తాను. ఎక్కడ ఉన్నా వస్తా"నని మాట యిచ్చింది సరళకి.

అత్తగారికి ఏమని చెప్పటం! స్నేహంలో ఉన్న అనుబంధం తనకి బాధ కలిగిస్తుంది. కాని అది ఆవిడకి ఎట్లాగ అర్థమవుతుంది?

రెండు రోజులు గడిచాయి. ఆనందరావ్ ఈ విషయం ఏమైనా అంటాడేమో, వెళ్ళమంటాడేమోనని ఎదురు చూసిన అనంతికి నిరాశే కలిగింది. ఉంగరాన్ని పోస్టులో పంపించమని ఇస్తున్నప్పుడు కూడా ఆనందరావ్ "పెళ్ళికి వెళ్ళాలని ఉందా?" అనైనా అడగకపోవటం అనంతికి బాధ కలిగించింది.

"అర్థం చేసుకోవాలనుకుంటారు కాని, తనకి ఇంత అనురాగపాత్రురాలైన వాళ్ళో ఈ క్షణంలో కలుగుతున్న బాధ లేశమైనా గ్రహించలేకపోయారు కదా! ఏమనురాగాలు, ఏమంత చేసుకోవటాలు!" అని అనుకుంది అనంతి ఒక విధమైన అభిమానం కలిగి అతనిపట్ల విముఖత కూడా కలిగించింది.

నాలుగు రోజులు గడిచాయో లేదో, అనంతి మనసుకి బాధ కలిగించే ఇంకొక విషయం తటస్థపడింది. ఆ ఏడు పంటల మీద ఆదాయం ప్రతియేటికంటె అధికంగా వచ్చింది.

మధ్యాహ్నం భోజనాలు అయ్యాక ముగ్గురూ కొంతసేపు కబుర్లు చెప్పుకుంటూ పెద్దహాలులో కూర్చోవటం అలవాటు.

"ఈ ఏడు డబ్బు కూడా ఎక్కువ వచ్చింది. మనవడిని ఇవ్వబోతున్నందుకు అనంతికి ఒక వెయ్యి ఇద్దామనుకున్నాను. దానికి ఇష్టమైంది ఏమి కొనుక్కున్నా సరే" అంది సుభద్రమ్మగారు. ఆమెలో కోడలిమీద ప్రేమ, మనవడు పుడతాడనే ఆనందం కూడా తొణికిసలాడుతున్నాయి.



'కిలకిలకిల కలకూజిత
నవోదయ విహంగమా''

ఫొటో: ఆర్. ఉదయభాస్కర్,

"మంచి బహుమానమే కొట్టావు మరి ఏం కొనుక్కుంటావో చెప్పు. ఆడవాళ్ళు ముందరనుంచే ప్లాన్ వేసుకుంటుంటారు; ఒకవేళ డబ్బువస్తే ఏంచేద్దామా అని."


"నేనింకా ఏమీ ఆలోచించుకోలేదు" అంది అనంతి భర్తనిచూసి.

కాని ఆనందరావ్ అనంతి కళ్ళలోకి చూసి "తరవాత చెప్పుందిలే" అనుకున్నాడు, రాత్రి భోజనాలయ్యాక "వెన్నెలగా ఉంది కొంచెంసేపు డాబామీద కూర్చుందాము." అన్నాడు ఆనందరావ్. అనంతికూడా ఆ అవకాశంకోసమే ఎదురు చూస్తోంది.

"వెన్నెలలో కొలటివాళ్ళు ఇంకో అందముగా కనిపిస్తారట. నిజం కదూ. ఈ చల్లని వెన్నెలలో నీ మనసులో కోర్కె ఏమిటో ఇప్పుడు నాతో చెప్పు. అనంతా" అన్నాడు ఆనందరావ్. "చెప్పమంటారా! నిజంగా తీరుస్తారా?" అంది అనంతి అనురాగంతో నిండిన కళ్ళల్ని ఆతనివైపు సారిస్తూ. "ఊఁ" అన్నాడు ఆనంద్ చెప్పమన్నట్లు.

"మన మిద్దరం కాశ్మీర్ వెళ్దాం"

కొన్ని నిముషాలు ఆనందరావ్ మౌనంగానే ఉండిపోయాడు అనంతి ఇటువంటి కోరిక కోరుతుందని అతడు అనుకోలేదు.



నంజనగూడు ఔషధములకు ఒకటవనుకు ఒక సాక్షినుచు అహ్వానించెదము.

# ఆదర్శాలు ఆచరణలు

అప్పటినుంచి తేజశ్వినికి "మళ్ళీ ఇటువంటి కోరిక కోరకు అనుకోలేదు. అనలో ఏదో కావాలనుకుంటూ అనుకున్నాను. కానీ నాకూ సంతోషంగా వుంది అనంతా! తప్పకుండా చూదాం. పిల్లలనీ వాళ్ళనీ వెళ్ళొచ్చు" అన్నాడు ఆనందరావ్. అనంత చాలా సంతోషించింది.

అనుకున్నాడు మధ్యాహ్నం అనంత పడుకొని ఏదో పుస్తకం చదువుతోంది. సుభద్రమ్మగారు అక్కడికి వచ్చింది.

"జానకీదేవిగారు కబురు చేసింది. కొత్త రకం సర్కస్ వచ్చిందట. మృగాలు, కోతులు ఇంకా ఏవో వినోదాలు చేసి చేపిస్తారట."
మీకు బండలవిక్కడే అవుతుందట దగ్గరగా. నీవు వచ్చేటే తీసుకో." అంది.

అనంత లేచి కూర్చుంది మెల్లగా. సుందర నవ్వొచ్చింది అనంతకి. "నాకు సర్కస్ అక్కర లేదుగదా" అని. వెంటనే భయంకూడా వేసింది, ఆ సర్కస్ తీసుకో వలసివస్తుందా అని అనుమానంతోచి.

"ఎప్పుడు వస్తాడు?" అంది.

"సధ్యాహ్నం. ఇవాళ పంపిస్తానని ఆవిడ కబురు చేసింది."

సర్కస్ నిజంగానే బాగుంది. అనంత కూడా ఆనాటి ఉత్సాహం సంపాదించింది. తరవాత అనంతరావ్ కి సుభద్రమ్మగారు చూపించి నప్పుడు అతను అనంతని పిలిచి,

"మరి సర్కస్ కావాలా? కాశ్మీర్ వెళదామా?" అన్నాడు.

కొంచెంసేపు ఊరుకుని,

"కాశ్మీర్ వెళదాం" అంది అనంత.

"అదేమిటి?" అని ప్రశ్నించింది సుభద్రమ్మగారు. ఆవిడకి కాశ్మీర్ వెళ్ళటం ఏమిటో అర్థం కాలేదు.

"కాశ్మీర్ చూడాలనుంది అమ్మా" అనంత. అది అనంత కోరికట. సర్కస్ కూడా వద్దంటోంది" అన్నాడు ఆనందరావ్.

సుభద్రమ్మగారి ముఖంలోకి కోపంగా ఒకటే లోపల, ఆగ్రహం వచ్చాయి "అదేం కోరిక! ఒక చీర అని నగ అని కోరు కుంటారు కాని. తెలుసా సరిగ్గా అంటారు కానీ, కాలు కదల్చకుండా ఉన్నమనిషి అంతదూరం ప్రయాణం చెయ్యటం ఏమిటి? కొండలమీద కొడుకుని కోవాలని చేసుకున్నాను. ఇప్పుడు అనంతని పంపటం ఏ విధంగానూ మంచిది కాదు. దగ్గరా, దూరా...పదిహేను రోజుల మైళ్ళ నుంటుంది. ఊహూ, ఎంతమాత్రం వీలుకాదు అనందూ" అంది.

అనంత చాలా నిరుత్సాహపడిందని ఆవిడ గ్రహించింది.

"మళ్ళీ ఇంకోసారి అనుకోకు నీ మేలు కోరి చెప్పాను. పెద్దవాళ్ళం ఏది చెప్పినా మా అనుభవాలన్నీ చవుకుని చెబుతాము. అది అర్థం చేసుకో. ఇప్పటి స్థితిలో అంత ప్రయాణం, ప్రయాణ మళ్ళీ ఒప్పు కోకు" అంది.

ఆవిడ మాట కొద్దిగా కొమర్చుకు పోలేదు.

"ఇప్పటినుంచే పాపాయి నిద్ర కదల నివ్వడం లేదు చూడు" అని ఆనందరావ్ హాస్యం చేశాడు.

కాని అనంత బాధని ఏదీ తగ్గించలేదు.

"ప్రకృతికూడా ఆడవాళ్ళని బానిసలుగా సృష్టించింది. ఆడవాళ్ళు మగవాళ్ళతో ఏ విధంగానూ సమానం కాదు" అనుకుంది.

అనంతని పురిటికి పంపమని సుభద్రమ్మగారికి అనంత పుట్టింటి నుంచి ఉత్తరం వచ్చింది. అనంత వెడుతుంటే.

"మాతమ్మ అత్తవారింటికి వెళ్ళినా, పెద్ద కోడలు దూరంగా ఉన్నా, అందరి మధ్యలా నిన్నే చూసుకుంటున్నాను. త్వరలో మనవడిని ఎత్తుకునిరా. జాగ్రత్త" అని మరీ మరీ చెప్పిందావిడ.

అనంత పుట్టింటికి వచ్చింది. ఉయ్యాలలో ఏడుస్తున్న పిల్లవాడిని చూస్తూ 'వదిన ఏదమ్మా" అంది.

"ఉద్యోగం చేస్తోంది గా" అని జవాబిచ్చింది తల్లి. అనంతకి తల్లి ఉత్తరాలలో కొత్త సమాచారం రాస్తుంది. ముఖ్యంగా కోడలి విషయం ఏమీ అదివరకు రాయదు.

"ఎప్పటినుంచి ఎమిటమ్మా?" అని తిరిగి ప్రశ్నించింది అనంత.

"ఏ. ఎప్పుడో పోయింది గా. ఆసుపత్రి కాలేజీలో సెక్రటరీగా చేరింది. అప్పుడే రెండు నెలలయింది." అందావిడ. పిల్లవాడు ఏడుస్తున్నాడు.

"ఎత్తుకో అమ్మా" అంది అనంత.

"ఊహూ, వాడికి కొత్తవాడి తెలిసింది. వాళ్ళమ్మ. తను లేకపోతే ఏంచేసేది అదేగా ఎత్తుకోవటం. నావల్ల" అంది. అనంతకి నవ్వు వచ్చింది. బహుశః తల్లికి మనుమడిని ఉద్యోగం చెయ్యటం ఇష్టం లేదు కాబోలు అనుకుంది. అనంత కాఫీ తాగుతున్న ప్పటికి వదిన మనవడిని ఒళ్ళో వేసుకుని ఊపుతోంది. తండ్రి కుర్చీలో కూర్చుని మంచి నీళ్ళు తాగుతున్నాడు.

"ఇంకా ఇంకోసారి రాలేదా అమ్మా" అని ప్రశ్నించింది అనంత.

"వాళ్ళ పెండకోలం ఇట్లాగే అవుతా

## యువతులనుగురించి

పురుషుని జీవితభాగస్వామి యువతి అట్టి యువతిని గురించి ప్రతి పురుషుడూ తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్త్రీలనుగురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అనేక అద్భుత విజ్ఞాన విషయాలు 'యువతి' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీ అను గురించి మీరింతవరకు కని విని ఎరుగని అనేక రహస్యాల విషయాలున్నాయి. రచన ఎ. యస్. మూర్తి వెల రూ. 3-50 పోస్టు ఖర్చులు ఉచితం మూర్తి అండ్ సన్స్, 88, పిటర్స్ రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసి వి.పి. ద్వారా పుస్తకము పంపబడును.

## RATNAMS 'N'-OIL.

అంగపరములు బలహీనత చెంది, చిన్న వయసులో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం|| ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904
మునిసిపల్ బిల్డింగ్స్, అజంపూరామార్కెట్ దగ్గర, హైదరాబాద్ (దక్కన్) 2 A.P

రిస్తాయి. నేను లేకపోతే ఇంకేగా మరి. ఎంత కష్టపడుతున్నా, మమకారం తెం తెంపుకోలేము" అన్నాడతను.

అనంత తండ్రి నవ్వుతూ "తన కిష్టం లేకుండా కోడలు ఉద్యోగం చేస్తోందని మన పడిబాధ కోసం మీ అమ్మకి. నువ్వు లేకపోతే, అయినా లేకపోతే, వాడిని నర్సింగ్ హోమ్‌లో పెట్టి ఉద్యోగానికి వెడుతుంది" అన్నారు. భార్య వైపు తిరిగి.

"అది వాళ్ళ ఖర్మ" అంది కన్నీళ్లు పెట్టుకుని అనంత తల్లి.

తల్లి చేతిలో పిల్లవాడినందుకుని ముద్దు పెట్టుకుంది అనంత.

అనంతకి విమల చిన్నప్పటి స్నేహితురాలు. విమలది చాలా సరళమైన స్వభావం. అంత అందగత్తె కాకపోయినా ఆకర్షణీయమైన రూపం. అన్నయ్యకీ ఈ సంబంధం వచ్చిందని తెలియగానే అనంతకి చాలా సంతోషం కలిగింది. "విమల చాలా మంచి పిల్ల. బాగుంటుంది. తప్పక చేసుకోవాలని" తల్లితోటి, అన్నయ్యతోటి మరీ మరీ చెప్పింది.

విమల ఇంకా కాలేజ్ నుంచి రాలేదు. అనంత ఆలోచిస్తోంది, "విమల ఎంతో మారి ఉంటుంది. ఉద్యోగం ఎందుకు చేస్తోంది! అమ్మకి ఇష్టంలేదు కాబోలు. అన్నయ్య అభిప్రాయమేమిటో" అని.

విమల వస్తూనే "వచ్చావా! అనుకున్నానులే. నేను వచ్చేటప్పటికి ఇంట్లో వుంటావని. బావయ్యొచ్చారులే. మరి మీ బాబు ఏడి" అని ఆప్యాయంగా పలకరించింది.

విమల సరదాగానే ఉంది అనుకుంది అనంత.

అన్న వదినగార్ల సంసారం చూస్తూనే ఉంది అనంత.

పొద్దున్న లేచి విమల ఒకగంట పిల్లవాడితో గడుపుతుంది. తరవాత కాలేజీకి వెళ్ళటానికి తయారవటంతో సరిపోతుంది. భోజనంచేసి వెళ్ళి మళ్ళీ సాయంత్రమే కాలేజ్ నుంచి రావడం. పాలు పట్టడం ఆయాపని. అనంత తల్లి పట్టుదలగా మనవడి పోషణ విషయంలో కాసేపూ జోక్యం కలిగించుకోదు. సాయంత్రం ఇంటికి వచ్చాక అన్నయ్య వదినకలిసి కాఫీ తాగుతారు. మళ్ళీ రాత్రి భోజనాలయ్యేదాక పిల్లవాడిని చూసుకుంటుంది. తరవాత ఆయాకి అప్పగించి, కాలేజ్ వర్క్ చూసుకుంటుంది. పడుకోగానే నిద్రపోవడానికి లేస్తుంది. అంతా టైమ్‌ప్రకారం నడుస్తుంది.

అనంత ఒకరోజు పిల్లవాడేడుస్తున్నాడని ఎత్తుకోటానికి వెళ్ళింది. అక్కడే అనంత అన్నగారు వాణ్ణి గుండె పట్టుకుంటున్నాడు.

"నేను పుట్టి పెరిగాను కదూ అన్నయ్యా" అంది అనంత.

"రోజూ అవసరం వచ్చినప్పుడు నేనేగా పట్టుకోవటం" అన్నాడతను నవ్వు మొహంతో.

"వదినకు తీరకపోతే అమ్మని పట్టిపెట్టమనకూడదూ" అంది అనంత.

"కోడలు వచ్చాక కూడా అమ్మకి పని చెప్పటమెందుకని విమల అన్నీ తనే చేస్తానంటుందికాని, తనకి టైము వుండదని నేనే నాపనులు అప్పగించను. మొదట విమల ఉద్యోగం చెయ్యటం నాకూ ఇష్టంలేకపోయిందికాని, ఇప్పుడు ఇష్టంగానే వుంది. అన్నీ పద్ధతి ప్రకారం జరిగిపోతాయి విమల కూడా సమర్థురాలు" అన్నాడతను.

"అన్నయ్య చాలా మంచివాడు. అతని సహకారమే లేకపోతే వదిన ఉద్యోగం చెయ్యగలిగేది కాదు" అనుకుంది అనంత.

"సాయంత్రమే విమలతో" అంది అనంత.

"అన్నయ్యగుండెలు తనే కట్టుకుంటుంటే పాపం జాలివేసింది వదినా" అని.

ఆమాటలకి విమల గట్టిగా నవ్వుతూ "ఆ మాత్రానికే జాలిపడితే నేనిట్లా ఉద్యోగం చెయ్యగలనా" అంది.

"అన్నయ్యకి ఇష్టమేనటగా" అంది అనంత.

"ఆ ఇష్టమే. ఈ పరిస్థితికి రావటానికి ఎన్ని కన్నీళ్ళు, ఎన్ని అంతర్యుద్ధాలు జరిగాయో. ఉద్యోగం చేస్తూ సుఖంగా ఉన్నాననా! ఒక క్షణంలో మనసుకి త్యాగం చెప్పుకుంటే ఏ క్షణంలో అది కుంగిపోతుంది."

"నువ్వు ఉద్యోగం చేస్తావని నేను ఎప్పుడూ అనుకోలేదు విమలా" అంది అనంత. మామూలుగా వదినా అని, స్నేహంగా మాట్లాడేటప్పుడు విమల అని పిలవటం అనంతకి అలవాటు.

"నాకా ఉద్దేశం ఉండేది కాదు కాని, కొన్ని పరిస్థితులలో ఆ ఉద్దేశం కలగటమే కాక ఉద్యోగం చెయ్యటం అవసరమనిపించింది."

కొంచెంసేపు ఊరుకుని విమల చెప్పటం మొదలుపెట్టింది. "మీ అన్నయ్యది ఒక రకపు స్వభావం. నాకు విచిత్రంగానే అనిపిస్తుంది. ఆ మనిషిని ఎటువంటి భావాలు కదలించవు. జీవితాన్ని గురించి ఊహాలు ఉద్దేశాలు ఉన్నట్లు కనిపించవు. ప్రతిరోజూ ఒకేలాగ గడిచిపోయినా ఆయనకి విసుగు లేదు. స్నేహితులు అక్కరలేదు. అది ఒక ఒంటరి ప్రపంచమనిపిస్తుంది. ఆ స్వభావం నా స్వభావానికి ఎంతో దూరం. అది అట్లా ఉంచు ఆయన విషయాల్లో నాకే మాత్రం జ్ఞానం లేదు విసుగటానికి, నా ఉద్దేశాలు

(44-వ పేజీ చూడండి)

A PRACTICAL GUIDE TO ANDHRA PRADESH T. A. Rules By
K. Ramanaswamy Senior S. A. S. Accountant and Training superintendent, Office of the Accountant General, A. P Madras-2 Copies from: 15 Singaramudali St Madras-17
Price Rs-3 : : Postage extra.

## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనదిన్నీ. శరీరాన్ని గుల్లచేయునట్టి ఈ వ్యాధి. దీని సంబంధంలో చిక్కినవారిని ఆరోగ్యకారోజ మృత్యువుకు అప్పగించేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమను ఉపయోగించకుండుట, నడుములో నొప్పి, మాపు మాంద్యము, కొద్దిలో నష్టరి, తరచుగా మూత్రవిసర్జనతో ఈ వ్యాధి మొదలవును. [illegible] చికిత్స చేయించకున్నచో అధికదాహం, అతి కొంచెం నోరు ఎండుట, మరపు, కాళ్ళలో వాపులు, తిమ్మిర్లు, శరీరమంతా పొక్కులు, [illegible] నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర దారుణమైన వ్యాధులు మొన్నే సంభవింపవచ్చును.

"వీనస్ చారమ్" మూత్రలు వాడి, అనేక వేల మంది రోగులను నుండి నివారణపొంది మృత్యుముఖమునుండి రక్షింపబడిరి. "వీనస్ చారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన ఆయుర్వేద విధానప్రకారం అమూల్య ఓషధులు, లోహములు, క్షారములు మొదలగువాని సారముతో తయారైనది. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు నరాలకు పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ చారమ్" సహాయముతో, సుఖముగా, తేలికగా జీవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు తృప్తికరమైన ఆహారము తినేందుకై రోగులు ఇష్టమైనవరకు ఆహారపదార్థములు తినవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును.

ధర: 50 మాత్రల సీసా రు. 6-75
ప్యాకింగు పోస్టేజి ఉచితము
[illegible]

Venus Research Laboratory (A. P. W)
P. O Box No. 587,. Calcutta.

# ఆదర్శాలు ఆచరణలు

(33-వ పేజీ తరువాయి)

చెప్పటానికి నాకు అవకాశం. కాని, వ్యతిరేకం కాని ఉండేది కాదు అనుకో. చిన్న విషయాలే నుకోండి. ఎంత తల్లక్రిందులు చేస్తాయో అది అనుభవించిన వాళ్ళకే తెలియాలి ముఖ్యంగా పెళ్ళిదగ్గర వచ్చే ప్రశ్న చాలా బాధిస్తుంది. ఏ ప్రకారం, ఆడవాళ్ళు కూడా ఉద్యోగం చెయ్యడమే 'అందరూ చేస్తున్నారని ఉబలాటపడటం కాదు.

కాలేజీలో ఉండగా మేము ఆరుగురం చాలా స్నేహంగా ఉండేవాళ్ళం. ప్రతి సంవత్సరం పిక్ నిక్ కి ఎవరితోటకో వెళ్ళేవాళ్ళం. ఇప్పుడు పెళ్ళికాకుండా మిగిలింది ప్రమీల ఒక్కతే. సావిత్రి దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది.

"మనమందరం కలిసి పిక్ నిక్ కి వెడుతుండేవాళ్ళం కదా. ఈయేడు కుటుంబాలతో వెడదాం. ఈసారి ఇంకా ఎక్కువ సరదాగా జరగాలి. కనకలత అన్ని ఏర్పాట్లు చేస్తోంది" అని.

సావిత్రి డాక్టరయింది. నాళ్ళయ్యన పిల్లలు. కనకలత. అమె భర్త ఇద్దరూ కూడా కాలేజీ లెక్చరర్లు. సావిత్రి, కనకలత కూడా చాలా సరదాగా ఉంటారు. వాళ్ళకి నా సంగతి తెలియదు.

కాని ఇన్నాళ్ళకి మళ్ళీ వాళ్ళందరితో కలిసి సరదాగా గడపాలని నాకు చాలా కోరిక కలిగింది.

అన్నయ్యతో చెప్పాను. ఆయన స్వప్నంగా అన్నారు. "వాళ్ళందరితో నాకు మొహమాటంగా ఉంటుంది. నేను రాను." అని. నన్ను ఇక మైనే వెళ్ళమన్నారు.

ముందు నాకు వెళ్ళాలనిపించలేదు. దుఃఖం కలిగింది. కాని తరవాత ఎందుకు వెళ్ళకూడదు? తప్పకుండా వెళ్ళాలి. ఉద్దేశాలు కలవంత మాత్రాన మనం చేసేది తప్పేముంది! ఎవరి అభిప్రాయాలు వాళ్ళు నెరవేర్చుకుంటూ అనురాగంతో ఉండలేమా. ఇది సాధించలేనా అని నాకు చాలా పట్టుదల కలిగింది. ఆయనదగ్గరకు వెళ్ళి,

"సరే నా స్నేహితురాళ్ళను చూసి చాలారోజులయింది. నాకు వెళ్ళాలని ఉంది ఒక ముప్ఫై రూపాయలు మాత్రం మీరివ్వాలన్నాను." నాకోసం డబ్బు అడగటం అదే మొదటిసారి

"నీకు తెలియనిదేముంది విమలా. నీ ఖర్చుకి అంత కొనుక్కోడం వద్దనను. ఇంటి ఖర్చుకి వంద రూపాయలు ఇస్తాను. మన ఖర్చులు ఎంత అవుతాయో చూసి. మిగతా యాభైలో పది నీకు ముప్పై గుప్పెట్లో ఉన్నాను పాతిక రూపాయలతో. ఇంకెక్కడివి మిగులుతాయి?"

తలుచుకుంటే ఇవ్వలేరా? వద్దో కూడదా. నాకు చెప్పలేని అభిమానం వచ్చింది. అడిగి లేదనిపించుకున్నానని. తరగానే ఇటువంటి

దేమైనా జరిగితే "మరి సంపాదన తక్కువనీ, నీ సరదాలకి నేను ఖర్చు పెట్టలేననీ" అంటూండేవారు.

నిజమే ఎక్కువ సంపాదన లేకపోవచ్చు. నేను తలకిమించిన కోర్కెలేమీ కోరలేదు. అంత అవివేకంగా నాకు లేదని నాకు తెలుసు. అంతమాత్రానికే చిన్న చిన్న సరదాలు తీర్చుకోకుండా ఎవరూ ఉంటారు? కేవలం తినటం, కట్టుడటమే జీవితం అంటే ఎవరికి విసుగు పుట్టదు!

మా అన్నయ్య గురించి చెడుగా చెప్తున్నానని నువ్వు అపోహపడవద్దు. అనంతా! నువ్వు చదువుకున్న దానివి కనక ఈ పరిస్థితుల్ని అర్థం చేసుకోగలవని చెప్తున్నాను. తరవాత ఉద్యోగంకోసం ప్రయత్నించాను. ఇదివరకు చదువుకున్న ఊరేగా ఇది కాలేజీ ప్రిన్సిపాల్ తప్పకుండా ఉద్యోగం ఇస్తానంది.

మా అన్నయ్య ఎక్కువేమీ మాట్లాడలేదు.

"నాకు ఆడవాళ్ళు ఉద్యోగం చెయ్యటం ఇష్టంలేదు కాని నీకు నా సంపాదన చాలకపోతే నీ సరదాలు తీర్చుకోవాలనే కోరిక ఉంటే ఉద్యోగం చేసుకో" అన్నారు. ఆ మాటలు విన్నాక ఉద్యోగం మానేద్దాం, అనిపించింది.

"ఆయన సంపాదనతో తృప్తిపడలేనా! ఆర్థికంగా దుస్తులకు సుఖాలకి తృప్తిపడగలను, సామాన్యురాలిగా బ్రతకగలను కాని నేను సాధించింది ఏమిటి, ఇంత చదువుకుని. ఇన్ని అభిప్రాయాలు పెంచుకుని! అతని ఉద్దేశాలు వేరు, నా ఉద్దేశాలు వేరు. ప్రపంచమంతా నాగరికత వ్యాపించి పోతుంటే ఇంకా ఈ దాస్య భావాలక్రింద నలిగిపోయి బానిస పడటమేమిటి? అత్తయ్య' వాడు ఏడుస్తున్నాడు. నీ పనిమనిషి ఎక్కడికి వెళ్ళింది?" అన్నారు. దీన్ని భరించగలిగేశక్తి నాలో ఉండీ కూడా నేనెందుకు బలహీనురాలిగా ఉండాలి!


అది ఒక ఆవేశం అనంతా!

ఆ రాత్రి నేను పడినబాధ వర్ణనాతీతం.

మా అన్నయ్య నా ఉద్దేశాలలో కొంచెమైనా మమకారం చూపించినట్టుంటే నేను ఉద్యోగానికి ప్రయత్నం చేదాన్ని కాదేమో! ఆయనకి యిష్టంలేనిపని అని బాధ, ఏమైనా దీనిని సాధించాలని పట్టుదల, ఈ రెండింటిమధ్య ఎంత నలిగిపోయానో చెప్పలేను మాటలలో.

"ఇకపైన ఆడపిల్లల కాలేజీలో ఉద్యోగం చేస్తుందట" అని మా అమ్మగారు మామగారితో చెప్పారు.

"శేఖర్ కి ఇష్టమైతే, నాకు చెప్పవక్కర లేద"న్నారుఆయన. ఆయన ఇంటివిషయాలు



"నాన్నా అమ్మ కాఫీలు తాగడానికి పిలుస్తోంది."

చిత్రం: వి. వి. సత్యమూర్తి, రామచంద్రపురం.

అంత తొందరపడకండి. నా అక్కకి చాలా కోపం వచ్చింది. ఇప్పటికీ కోపమే. అన్నయ్య ఉద్యోగం చేస్తున్నా చాలా మాటలు అనేవారు.

"ఇంక నీకు నా లెక్క మాటే. నిన్ను నీవే పోషించుకోగల"వని, "ఒక యాత్రకు వాయలు అప్పు ఇస్తావా!" అని "బ్యాంక్ లో ఎంత నిలవుందని".

ఆ తో స్వానికి పరిపోషాలకి ఉండేలో ముంటుప్పేది. కాని అన్నింటికి ముందు వహావమే అని నవ్వుతూ ఉండేదాన్ని. ఇప్పటికి పరిస్థితులు కొంత సర్దుకున్నాయి అనంతా. నన్ను. నా పరిణాగా కనిపించే ప్రత్యేకంగా చూసే నాకి సమస్య అన్నాయని. పరిస్థితులతో ఇంత పోరాడాలని అనిపించదుకదూ!" అంది చిరునవ్వుతో.

అనంత కూడా నవ్వుతూ, "అసలు మన అలా తనకే అన్నింటికీ మూలం, ఈ సృష్టిఅంతా భగవంతుడి లీల అనిత అన్నట్లు. చిన్నప్పటి నీ స్వభావాన్ని బట్టి నువ్వు అన్నీ సహించగలవని గలదానివనే అనిపించేది కాని, ఇట్లాగ పటు పలతో సాధించగల స్వభావం కలదానివని అనిపించేదికాదు. ఇప్పటికీ నాకది ఆశ్చర్యంగా ఉంటుంది. పెద్దవాళ్ళెవరూ ఎట్లా మారిపోతారా అని" అంది అనంత

తరవాత ఒకగంట విమల అనంతకి బొట్టు పెట్టి, చీర, రవికెలగుడ్డ, మిఠాయి యిచ్చింది. "మొన్న నేనేదో అమ్మ అన్నీ ఇచ్చి పేరంటం చేసి తీసుకువచ్చింది మళ్ళీ నువ్వు ఇవ్వాలా, వదినా!" అంది అనంత.

"నా ప్రియమైన స్నేహితురాలివి గానో అభిమానపాత్రురాలి వయిన వదినగానో నేను ఇవ్వకూడదేమిటి! నా చేతులతో ఇస్తే నాకు తృప్తిగా వుంటుంది. పేరంటానికి రావాలని సరదా పడ్డాను కాని, పరీక్షలు ఉండటం వలన రాలేకపోయాను" అంది.

అనంత భర్త ఆనందరావ్ ని, అన్న శేఖర్ ని పోల్చి ఆలోచించింది. ఇద్దరి, స్వభావాలలో స్థితిగతులలో చాలా తేడా వుంది. కాని తనకీ, వదినకీ ఒకలాంటి సమస్యే ఎదురయింది. వదిన ఉద్యోగం చేస్తోంది. తనకి చెయ్యాలని కోరిక వుంది. తనకు ఎంత బుద్ధి ఉంటే ఏంకేం తన అభిప్రాయాలు నెరవేర్చుకోలేదు. ఒక సరదాగా పెళ్లికి యాత్రకి తనకివ్వమని అడిగితే తనభర్త ఇవ్వాలిగి ఉండికూడా ఇవ్వలేదు. ఎంత సరళంగా అనుకుంటారు! నాది, నీది అనే భేదం తనకి ఇష్టంలేదట. పోనీ అడిగింది, కోరిక తీర్చుదామనే తలంపు ఆయనకెందుకు కలగకూడదు గుక్క! మద్రాస్ వదిలి చెయ్యమని వేగానైనా ఉండాలి. ఉద్యోగం కూడా చెయ్యాలి. మంచి మాటతో మరిపిస్తే అన్నీ సమ్మోస్తుంది. ఎంత బల


## మీరు చదవ దగ్గవి

**జీవితరహస్యాలు:**—ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు తెలుసుకోవలసిన అనేక గుప్తరహస్యాలున్నాయి. వెల రూ. 3-50.

**యువతి:**—యువతులను గురించి మీ కెప్పుడు విని ఎరుగని అనేక గుప్తవిషయాలమయం. వెల రూ. 3-50

**సంతానం:**—దాంపత్య జీవితాన్ని గడుపుతూకూడా సంతాన నిరోధానికి 32 సరిక్రొత్త మార్గాలు. వెల. రూ. 3-50.

**చేతిపనులు:**— సబ్బులు, సెంట్లు, ఇంకా సిరా మొదలయిన 200 రకాల వస్తువులు చౌకగా చేసుకోనే పద్ధతులు. వెల రూ. 3-50.

**ఆత్మజ్ఞానము:**—సర్వశాస్త్రసారం ఆత్మను గురించి, యిదివర కెవ్వరికీ తెలియనివి, పరిశోధకులు కొత్తగా కనుగొన్న అద్భుత విషయాలు. వెల. రూ. 2-50.

**ఉద్యోగదర్శిని:**—మన దేశంలోగల అన్నిరకాల ఉద్యోగాలు, వాటికి కావలసిన అర్హతలు, పొందేమార్గాలు. వెల రూ. 5.

**విద్యాదర్శిని:**—మన దేశంలో చెప్పే 200 రకాల చదువులు, వాటివల్ల వచ్చే ఉద్యోగాలు, లాభాలు, అవి చెప్పే చోట్లు మొదలయిన సర్వవిద్యావివరాలు. వెల రూ. 5.

పైవాటి రచన ఎ. యస్. మూర్తి M. A., సొమ్ముముందుగా పంపనవసరము లేదు. పోస్టు ఖర్చులు ఉచితం. దశిసేవ ప్రచురణలు, ఏలూరు (ఆంధ్రదేశ) ఉత్తరం వ్రాస్తే వి. పి. ద్వారా మీ యింటికి పంపబడును.

MASTIE



# రీటా

మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!

కేశములకు ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.



మనోహరమైన, నల్లని, విడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది వేరొకటి లేదు. దీనికి రీటాపై ఆధార పడండి....అంతేగాక ఇది ఇట్టతల, చుండ్రు, వెరయుట రానీయదు.

రీటాను కొబ్బరినూనె లేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.

ప్రతిచోటా దొరకును



# రీటా

అందమైన కేశములను పెంచును.

రీటో కంపెనీ, మద్రాసు.

R.1-76

# ★ ఆదర్శాలు ఆచరణలు ★

[illegible] చివరికి తనే లొంగిపోయింది. విమలకి ఎంత పట్టుదల! భర్తమీద ప్రేమ ఉన్నప్పుడు నిగ్రహించుకుని, ఆశయాన్ని సాధించటం నిజంగా గొప్పతనమే" అనుకుంది.

అంతలోకి ఆడపిల్ల పుట్టింది. బారసాలకి ఆనందరావు, సుభద్రమ్మగారు వచ్చారు.

"మూడోనెల రాగానే పంపిస్తామని రా. ఆడపిల్లయితేనేం, ఇంటికి లక్ష్మి" అంది ఆవిడ.

"అట్లా వున్నావేం?" అన్నాడు ఆనందరావు.

"ఎట్లా వున్నాను" అంది అనంత "ఏదో ముభావంగా వున్నట్లు, దూరమైపోయినట్లు అనిపిస్తోంది అనంత" అన్నాడతను. అనంత ఏమీ జవాబివ్వలేకపోయింది.

మూడోనెల రాగానే పంపించమని చెప్పి ఆనందరావు, సుభద్రమ్మగారూ వెళ్లారు.

"మీ కాలేజ్‌లో ఏమైనా ఖాళీలు ఉన్నాయా?" అని అడిగింది అనంత.

సాయంకాలం వరండాలో కూర్చున్నారు. వెన్నెల. అనంత కూతురికి పౌడర్ వేస్తోంది. కొడుకుతో ఆడుకుంటున్న విమల తలెత్తి అనంతని చూస్తూ—

"ఏం, నీకు కూడా ఉద్యోగం చెయ్యాలని ఉందా? ఏదా నీకే అవసరం అనంత. ఈ మధ్యే కెమిస్ట్రీ డెమాన్‌స్ట్రేటర్ వెళ్ళిపోయింది. ఇంకా ఎవరూ రాలేదు ఆవిడ ఖాళీలోకి" అంది విమల.

అలవోకగా నవ్వుతూ — "నాకేమి అవసరము లేదు కానీ, ఉద్యోగం చేస్తే ఎలా వుంటుందో చూడాలనిపిస్తుంది. కొన్నాళ్ళు చెయ్యాలని ఉంటుంది" అందిఅనంత.

"మీ అమ్మగారు మాత్రం నామీద కోప్పడతారు. నేనే నేర్పానంటారు. ఆమాట మాత్రం నామీదకు రానివ్వకు" అంది విమల నవ్వుతూ.

ఒకరోజు సాయంత్రం అనంత, విమల సినిమాకి వెళదామని తయారవుతున్నారు. అనంతకి పాపాయిని వదలి వెళ్ళటం కొత్త. తల్లికి మరీ మరీ చెప్పింది.

'నాకు తెలుసులే. మిమ్మల్ని పెంచింది నేను కాదూ. మీరేం ఆయాల చేతుల్లో పెరిగారనుకున్నావా? నువ్వు వచ్చేటప్పటికి ఉయ్యాలో నిద్ర పోతూంటుంది చూడు,' అంది తల్లి.

అప్పుడే కొడుకుకి సాయంత్రం డ్రెస్ వేసి ఆయాకి ఇస్తోంది విమల. తనకి తగిలే మాటలు వినటం విమలకి అలవాటే. జవాబివ్వదు ఎప్పుడూ. జవాబిచ్చినా నవ్వుతూ పరిహాసంలోకి కలుపుతుంది. కాని ఆరోజు మాత్రం—

"పడే పడే నన్నే అంటారు నాకూ కష్టంగానే ఉంటుంది. ...మా నాన్నకి కూడా ...ది వద్దు అనేవారు. ఎంత సహించి అందరితో కలిసిమెలిసి తిరుగుదామన్నా చెవులు భేదించుకు పోయేలా అనే మాటలు. ఏమీ లేక నవ్వుతాను నేను. ఇంతకంటె ఎక్కడికో దూరంగా పోయి ఒంటరిగా ఉండటం మంచిది!" అంది చాలాకోపంగా.

తల్లి అన్న మాటలకి అనంతకి కూడా కష్టంగా తోచింది. వదినలాంటివాళ్ని అమ్మ మాటలతో కసి సాధించటం చాలా అన్యాయం. వదిన ఏమనుకుంటుందనీ, పట్టించుకోదని కాబోలు అమ్మకి చులకన." అనుకుంది అనంత. విమల ఆ మాటలు అనేసి అక్కడనుంచి వెళ్ళిపోయింది. ఇంక ఆరోజుకి సినిమా ప్రోగ్రామ్ ఆగిపోయినట్లే అనుకుంది అనంత.

పది నిముషాలలో విమల వచ్చి పద అనంతా! సినిమాకి వెళదాం" అంది.

సినిమా ఇంకా మొదలుపెట్టలేదు

'నువ్వు ఇకరావేమో అనుకున్నాను" అంది అనంత.

విమల నవ్వు మొగంతో

"నాకెవరినీ నొప్పించటం, గొడవ పెంచటం ఇష్టం ఉండదు అనంతా! వెళదామనుకున్నాం, ఎందుకు మానటం! ఇవాళ నాకు చాలా కష్టంతోచింది. అవి పెద్దవారు ఏదో అన్నా, నేను ఊరుకోలేకపోయింది. నా అవమానాన్ని అణుచుకోలేక పోయానే అని నాకే సిగ్గు వేస్తోంది" అంది

వదిన ఎంతమంచిది! అనుకుంది అనంత.

ఆ మరునాడు అనంత, తల్లి భోజనం చేస్తున్నారు విమల కాలేజీకి వెళ్ళింది.

సాధారణంగా భోజనం చేసేటప్పుడు తల్లీ కూతుళ్ళు పాతసంగతులు చెప్పుకోవటం, కుటుంబ వ్యవహారాలు చర్చించటం అలవాటు.

"ఇంత కష్టపడి పిల్లల్ని కాని, కని పెంచుతాము. పెద్దవాళ్ళయాక వాళ్ళు మాటేనా వినరు. తల్లిదండ్రి అంటే పరాయివాళ్ళలాగే చూస్తారు. మగపిల్లలు సరే; భార్య వచ్చాక ఆవిడ ఎంత చెపితే అంత. ఈ కాలం ఆడపిల్లలు కూడా చదువుకొని ఉద్యోగాలని వచ్చి చెప్పినమాట వినడం మానేశారు" అంది వస్తున్న మార్పులికి విసుగుకున్నట్టు.

'అమ్మా కాలం పద్ధతులు మారిపోయాయి. ఎల్లకాలం ఒకలాగే ఉంటుందా? మీ చిన్నప్పుడు ఉన్నట్టుందా ఇప్పుడు. అట్లాగే మేం పెద్దవాళ్ళమయ్యేటప్పటికి ఇంకా మారిపోతాయి పద్ధతులు. అయినా ఇందులో నీకు నచ్చనిదేమిటమ్మా"

"అనేకాలు అనంత. పిల్లలమీద ఎన్నో ఆశలుంటాయి. వాళ్ళు మనకి సంపాదించి పెడతారని కాదు వాళ్ళని పెంచేది, పిల్లల దగ్గర నుంచి ప్రేమ, అభిమానం కోరతాం. నలుగురు పిల్లలున్నా ఎవరూ దగ్గర లేరు. అక్క దూరదేశంలో ఉండి, ఎప్పుడో కాని రాదు. అన్నయ్య మీ పెద్దవదిన పోరటంవల్ల బదిలీ చేయించుకున్నాడా? ఇంక కావిడ చిన్నకోడలు, వదిన ఇది. ఇంటి మంచి చెడ్డలు అక్కరలేదు. తన ఉద్యోగం, తన భర్త, తన పిల్లవాడు అంతే. అత్తగారని, ఇల్లని ఏమీపట్టదు. [illegible] సంగతి చూడాలనా, ఇంతకంటే ఎక్కడికైనా ఒంటరిగా ఉండటం మేలని అనిపిస్తోంది!"

విమలపట్ల అనంతకి చాలా సానుభూతి ఉంది. కాని తల్లి దగ్గర ఏమీ అనలేకపోయింది.

"చదువుకున్న వాళ్ళకి ఏవో ఆదర్శాలు ఉంటాయి అమ్మా. మరి చదువుకున్న కోడల్ని చేసుకుంటివి. ఇంకా విమల [illegible] దమ్మా. మొన్న ఏదో ఆవేశంలో అంది కాని నిజంగా, మీ అందరికీ దూరంగా వెళ్ళాలని తనకి లేదు. ఈ రోజుల్లో ఆడవాళ్ళు కూడా ఉద్యోగాలు చేస్తారు. ఆ పరిస్థితులు రాక తప్పదమ్మా. మీ లాంటి అత్తగార్లు సర్దుకుపోవాలి మరి!" అంది నవ్వుతూ.

"చదువుకుంటే మాత్రం అందరూ ఉద్యోగాలు చేస్తున్నారా? నువ్వు మీ అత్తగారి దగ్గర ఉండి చక్కగా కాపురం చెయ్యటంలేదూ. కాని చేసినా సరే, మరీ దూరంగా వెళ్ళాలని కోరుకోవటం మా మనసుకు కొంత కష్టం కలిగిస్తుంది. పిల్లలు మాకు సంపాదించి పెట్టనవసరంలేదు. మా బతుకులు గడిచిపోయేటందుకు లోటు లేకుండా మీ నాన్నగారు సంపాదించారు. మేము కోరుకునేది ఏమంటే ఇంటి నిండా పిల్లలు తిరగాలని, సుఖంలోనూ కష్టంలోనూ సానుభూతి చూపించేవాళ్లుండాలని. [illegible]

---

భార్య: ఇప్పటికి మన అబ్బాయి మాట్లాడటం నేర్చుకొన్నాడండీ!

భర్త: నిజంగానా?

భార్య: అవునండీ! మేము 'జూ'కు వెళ్లాము. అక్కడ కోతిని చూసినప్పుడు మన బాబు "నాన్న" "నాన్న" అన్నాడండీ!

—సావిత్రి. పెనుగొండ.

---

సేవ చేసేటందుకు వచ్చికర్తూ వస్తారు, పెళ్లి కార్యాలు వస్తాయి కాని, తన వాళ్ళు దగ్గర ఉన్నారన్న స్తుందయ్యా. అనంతా" అంది తల్లి అద్దు పుతున్న కళ్ళతో.

అనంత మనసు కరిగిపోయింది. గాంభీర్యం, ప్రేమ ఉట్టిపడుతూ ఇంట్లో మసలుతూ ఉండే అత్తగారు మనఃపథంలో కదలింది.

మూడవ నెల రాగానే అనంత పడవ కాని ప్రయాణమయింది అత్తవారింటికి. తండ్రి తీసుకు వెళుతున్నాడు. పాపాయి నిద్రపోతుంటే బెర్తుమీద పడుకోబెట్టి తను కిటికీ గుండా బయటికి చూస్తోంది.

"పాపాయిని చూసి అత్తగారు చాలా మురిసిపోతుంది. అది నాకు తెలుసు. కాని ఒకప్పుడు అవిడకే దూరంగా ఉండాలని నేనే అనుకున్నాను కొడుకు, కోడలు, మనవలు దగ్గర ఉండాలని అన్నప్పుడే బాధ కాదూ ఆవిడకు" అనుకుంది. అనంతకి మనసులో అత్తగారి మీద అభిమానం గాఢంగా పొంగుకు వచ్చింది. రైలు పరుగెత్తుతుంటే అనంత మనసులో అనేక విషయాలు సింహావలోకన మవుతున్నాయి.

"ప్రపంచం ఒక కొత్త నాగరికత వైపు పరుగు పెడుతోంది. మనదేశంలో స్త్రీ విద్యతో పాటు, ఆడవాళ్ళు ఉద్యోగం చెయటం, దానివలన సాంఘిక జీవితంలో అనేక మార్పులు వస్తాయి. అంటే పాశ్చాత్య నాగరికత ప్రపంచమంతటా క్రమ్మి మన దేశాన్ని కూడా ఆవరిస్తుంది. క్రమంగా మన సంప్రదాయాలు క్షీణిస్తాయి కాబోలు. కాని ఈ నాగరికత సామాన్య మానవుడికి అందించిన దేమిటి? వేషం, దర్పం, సౌఖ్యం మీద లాలస మాత్రం కలిగిస్తున్నాయి. జీవితానికి విలువలు తగ్గిపోయినాయనిపిస్తుంది. మంచి తనానికి, నియమబద్ధమైన ప్రవర్తనకి విలువ పోయింది.

నేను అయన ఇష్టానికి వ్యతిరేకంగా ఉద్యోగం చేయ లేను. ఈ హృదయానికి తృప్తినిచ్చే ఆ అనురాగాన్ని కాదని పరిస్థితులతో పోరాడే శక్తి నాలో లేదు. కాను నేను బలహీనురాలి నేమో! స్త్రీలలో ఉండే మెత్తని అంతరంగమే నన్ని అబలంగా చేస్తోంది.

పరిస్థితుల నెదిరించటం గొప్ప తనమే కావొచ్చు కాని, అందుకు స్త్రీత్వమునకే మమతాపూరితమైన మృదుత్వ లక్షణం స్త్రీలలో నశించాలి.

అది నాలో నశించనివ్వను. నేను బలహీనురాలిగానే ఉంటాను. ఆ ఇంట్లో అందరూ ఆనందంగా నవ్వుకోవటమే నాకు కావాలి" అనుకుంది. అనంత ఇటు తిరిగేటప్పటికి నిద్రపోతున్న పాపాయి లేత పెదవులమీద చిరునవ్వు దోబూచులాడుతోంది.

★


ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.


చింతలూడి

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి: 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.

సికింద్రాబాదు బ్రాంచి: 7-2-148 హిస్సామ్‌గంజి పాత పోలీసుస్టేషను ఎదుట




సబ్ ఏజంట్లు: వి. మిలిండ్ అండ్ కంపెనీ, 15-8-560, బేగంబజారు, హైదరాబాదు.